క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కమల బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ శ్రీనివాసరెడ్డి, మంజర్‌జాఫ్రీ పాల్గొన్నారు.
చౌటుప్పల్ : చౌటుప్పల్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

తుంగ బాలుకు డాక్టరేట్



రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలుకు ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగం నుంచి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ జీ రత్నాకర్ పర్యవేక్షణలో పెట్రోలాజికల్, జియోకెమికల్ స్టడీస్ ఆన్ ది యాదగిరిగుట్ట గ్రానైట్స్ సదరన్ ఇండియా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు పీహెచ్‌డీ పట్టాను అందజేసినట్లు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. బాలును పలువురు గ్రామస్తులు, బీఆర్‌ఎస్‌వీ నాయకులు అభినందించారు.

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని పలువురు వృద్ధులకు ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి బుధవారం చేతికర్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రవణ్ కుమార్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, కొల్లూరి రాజయ్య, కార్యదర్శి చిగుళ్ల లింగం, బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సతోష్ గౌడ్, నాయకులు శ్రీధర్, వెంకటేశం, బింగి పాండు, బల్ల మురళి, పులి మణెమ్మ, గుజ్జ రామచంద్రం, నాగపురి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, దేవేందర్, రామకృష్ణ, శివలింగం, సుదర్శన్, నరేష్, నర్సింహ, జహంగీర్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు ర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొమ్మున బాలనర్సింహ, నాయకులు కరగల్ల కుమార్, మీసాల గణేశ్, కొమ్ము లక్ష్మణ్, కోట సురేందర్, కుక్క దానయ్య, కుక్క బాలనర్సింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం పిరికిపంద చర్య

భువనగిరిటౌన్ : మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగల్ మండలం అవుతాపూర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం పిరికిపంద చర్య అని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. స్థానిక మంత్రి ఆదేశాల మేరకే బీఆర్‌ఎస్ నాయకులు వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చారని ఆరోపించారు.

మట్టి తరలింపు అడ్డగింత

రాజాపేట : మండలంలోని చల్లూరు మల్లవాని చెర్వుగట్టు నుంచి దూదివెంకటాపురం పరిధిలోని ఓ వెంచర్‌కు అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను బుధవారం రైతులు, గ్రామస్తులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. వందల ట్రిప్పులు టిప్పర్లతో మట్టిని వెంచర్లకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు సమాచారం అందించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కార్యక్రమంలో బొంత సుధాకర్, ఎల్లయ్య, నర్సింగరావు, నర్సయ్య, పెంటయ్య, రాజు, గ్యార రమేష్, కోట పోలు, మధు ఉన్నారు.

స్టోన్ క్రషర్లపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : స్టోన్ క్రషర్‌లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజా సంఘాల జేఏసీ నాయకులు మైలారం జంగయ్య అన్నారు. మండలంలోని మర్యాల, మైలారం,రామలింగంపల్లి గ్రామాల్లో క్రషర్ల పేలుళ్లకు నెర్రలు బారిన పలు ఇళ్లను బుధవారం ఆయన పరిశీలించారు. అధికారులు మాముళ్ల మత్తులో ఉండడంతోనే క్రషర్ యజమానులు రెచ్చిపోతున్నారని నిబంధలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సుదర్శన్, మైలారం సుదర్శన్, ఆశయ్య,ఊట్ల రమేష్, పరిద ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీఓ యాదగిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సోషల్ ఆడిట్ కోసం చేపట్టిన పనులకు రికార్డులను సమకూర్చుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో సమస్యల తిష్ట

- ఆలేరులో చెత్తాచెదారంతో నిండిన మురుగు కాలువలు
- పలు కాలనీల్లో సీసీ రోడ్లు కరువు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



క్రాంతినగర్‌లో చెత్తాచెదారంతో నిండిన మురుగు కాలువ



బీసీ కాలనీలో ఇళ్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలు

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలో సమస్యలు తిష్ట వేశాయి. కనీస మౌలిక వసతులు లేక పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొలనుపాక రోడ్డు, కుమ్మరివాడ, పోచ్చమ్మవాడ, బీసీకాలనీ, సాయిగూడెం, బహదూర్‌పేట, ఆదర్శనగర్, గణేష్‌నగర్, జంగాల కాలనీ, క్రాంతినగర్ కాలనీల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..

మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. కాలనీలో మురుగు కాల్వలు సక్రమంగా లేకపోవడంతో మురికి కూపాలుగా మారాయి. మున్సిపల్ కేంద్రంలో పందులు, దోమల బెడద ఎక్కువైంది. దీంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందుల వల్ల దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురవుతున్నామని ఆయా కాలనీకి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందులు, దోమల నివారణ కోసం మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పందులు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శివారు ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం..

ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులున్నాయి. 6వ వార్డు బాహదూర్‌పేట, 2వ వార్డు సాయిగుడెం అభివృద్ధికి నోచుకోవడం లేదు. కుమ్మరివార్డు, ఎస్సీకాలనీ, రాంశివాజీనగర్, బీసీ కాలనీల్లో మురుగు కాలువలు, సీసీరోడ్లు దెబ్బతిన్నాయి. శివారు ప్రాంతాలపై మున్సిపల్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు.

సీసీరోడ్లు నిర్మించాలి



మున్సిపాలిటీగా ఏర్పడి మూడేళ్లు అవుతున్న అభివృద్ధి జరగడం లేదు. సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీలు లేక ఇబ్బందులు పడుతున్నాం. పందులు, దోమలు స్వైర విహారం చేస్తుండడంతో రోగాల బారిన పడుతున్నాం. అధికారలు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.

– వట్టిపల్లి రాజు, బహదూర్‌పేట

పట్టించుకోవడం లేదు



మున్సిపాలటీ పరిధిలోని శివారు ప్రాంతాలను అధికారులు పట్టించుకోవడం లేదు. రోజురోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయి. దోమల బెడద తీవ్రంగా ఉన్నా ఫాగింగ్ చేయడం లేదు. సమస్యలను అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– బందెల సుభాష్, స్థానికుడు

సమస్యలు పరిష్కరిస్తాం



మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామాలతో పాటు శివారు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం. పారిశుద్ధ్యం లోపించకుండా, మురుగునీరు వీధుల్లో రాకుండా చూసుకుంటాం. శివారు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.

– మారుతీప్రసాద్, మున్సిపల్ కమిషనర్, ఆలేరు

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం స్వామివారి చక్రస్నానంతో ముగిశాయి. ఉదయం హోమం, పూర్ణాహుతి, బలిహరణం, మహానివేదన, తీర్థప్రసాద వితరణ, పుష్పయాగం, ధ్వజారోహణం, పండిత సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, కోట అఖిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కోట సత్తిరెడ్డి, అధ్యక్షుడు నూకల లింగస్వామి, కోట చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, అజిత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జన్‌రెడ్డి, అర్చకుడు వంశీకృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, మాజీ ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం దేవాలయ చైర్మన్ అంకం యాదగిరి మాట్లాడుతూ గురువారం ద్రావిడ వేద అధ్యయనం, నివేదన, 4న లక్ష పుష్పార్చన, 5న ధ్వజారోహణం, గరుడ ముద్ద, 6న స్వామివారి కల్యాణం, 7న అభిషేకం, సుదర్శన హోమం, 8న రథోత్సవం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ధర్మకర్తలు భోగ రఘు, ప్రకాశ్, ఇందిర, లింగస్వామి, రామకృష్ణ, బాలరత్నం,అంజయ్య, లింగాచారి, లక్ష్మీకాంత్, నర్సింహ, కృష్ణ, పద్మ, నాగమణి, తంగెళ్ల సునిత, వనం ఉభయాకర్, చంద్రయ్య, మహేశ్, జానకిరాములు, రాజు, కార్తీక్, హరిశంకర్, మహేందర్, పెద్దల శంకర్, బాలయ్య పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల కరపత్రాలు విడుదల



కర పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ జానకిరాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని అంగడీబజార్‌లో గల శ్రీ సీతారామ ఆలయంలో ఈ నెల 8 నుంచి నిర్వహించనున్న సీతారామ విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలకు సంబంధించిన కర పత్రాలను స్థానిక ఎస్‌ఐ జానకిరాంరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం రామనర్సింహా రెడ్డి, కాగితాల నర్సిరెడ్డి, ఆలయ పూజారి పారునంది సూరిబాబు శర్మ, దంతూరి కృష్ణ, పల్లెర్ల వెంకన్న గుప్తా, పోచం కన్నయ్య, బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, సకినాల వివేక్ పటేల్, దంతూరి భాను, దామరోజు నవీన్‌చారి, పులకరపు వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేక దాడులు



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే బీఆర్‌ఎస్ నాయకులు దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై దాడి చేయడం తగదన్నారు. ఇక ముందు ఇటువంటి దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, కట్టికోల హన్మంతు గౌడ్, నోముల వెంకట్‌రెడ్డి, దిగోజు నర్సింహచారి, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.
ఆలేరురూరల్ : కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తున్నారని ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ ప్రశాంత్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కలకుంట్ల లోకేష్, జావేద్, నాగరాజు, భాస్కర్, మహేష్, ప్రభు, శివశంకర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



భువనగిరి : ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

భువనగిరి : విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌పీఈజేఏసీ ఆ ధ్వరఆధ్వర్యంలో పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలను ధరించి మధ్యాహ్నం భోజన విరామం సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులకు 2022 వేతన సవరణ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు మార్పిడి చేయడంతో పాటు ఆర్టిజన్లకు పర్సనల్ పే బేసిక్‌లో కలుపుతూ పీఆర్సీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అమర్నాథ్, కన్వీనర్ డీఎస్ మల్లికార్జున్, కో కన్వీనర్లు బొబ్బిలి మురళి, ఎంఆర్ రవీందర్, శ్రీనివాసులు, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, సిద్ద లింగం, బాల నరసింహ, మహేందర్‌రెడ్డి, ఐలయ్య, వెంకటేష్, రామనారాయణ, సోమమ్మ పాల్గొన్నారు.
చౌటుప్పల్ : వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ ఉద్యోగులు మాట్లాడుతూ పీఆర్‌సీ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ అమలు చేయాలన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సోమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, భిక్షపతి, విజయ్‌కుమార్, నర్సింహ, అక్బర్‌అలీ, పవన్, శ్రీధర్, తిరుమలయ్య, రమేష్, అనూష, లక్ష్మమ్మ పలువురు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రెడ్డి సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, సర్పంచ్ గూడ ఉపేంద్రరవీందర్, ఉప సర్పంచ్ బత్తిని రవి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మొగులాల్, సత్యనారాయణ, కుమార్ పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

అడ్డగూడూరు : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ఉదయ్ కిరణ్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సంస్థాన్ నారాయణపురం: మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ గుత్త ఉమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేటి నుంచి క్రీడావారోత్సవాలు

బీబీనగర్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ఆధ్వర్యంలో గురువారం నుంచి వివిధ శాఖల ఉద్యోగ మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీవాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నట్టల నివారణ మందులు వేయించాలి

రామన్నపేట: గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేయించాలని వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ అన్నారు. బుధవారం నీర్నెముల గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు యాదయ్య, సిబ్బంది సురేష్, సుజాత, చల్ల యాదయ్య, దాసరి మల్లయ్య, కన్నెబోయిన లింగయ్య, చల్ల ముత్యాలు, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

భువనగిరిటౌన్ : వలిగొండ మండలం అర్రూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు అయిత రాములు, సుదేష్ణ వివాహ మహోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏట నాగేశ్వరాచారి, క్లబ్ ప్రతినిధులు రవీందర్, చంద్రశేఖర్, భాస్కర్, రామకృష్ణ, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని 9వ వార్డులో గల పాతగుట్టలో శ్రీపోచమ్మ అమ్మవారి విగ్రహాన్ని కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలను నిర్వహించారు. వేడుకల్లో గంగసాని నవీన్, రామారావు, మాటూరి మల్లయ్య పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

వలిగొండ : మండలంలోని సుంకిశాలలో ప్రవాస భారతీయులు పైళ్ల వెంకట్ రెడ్డి సౌజన్యంతో నిర్మించనున్న శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ మెట్టు కొండల్ రెడ్డి, నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి చెరుకు శివయ్య, పైళ్ల మోహన్ రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, కొమ్మగాని జంగయ్య, బాలకృష్ణ, ఎల్లస్వామి, కిష్టయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి

బొమ్మలరామారం : పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో బుధవారం మాట్లాడారు. కార్యక్రమంలో మైలారం లక్ష్మయ్య, నాగరాజు,మధు, వెంకటేష్, బాలకృష్ణ, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన కట్టా రాజు గౌడ్ మాతృమూర్తి కట్టా ఇందిర బుధవారం మృతి చెందింది. ఈ మేరకు ఇందిర మృతదేహాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, మహదేవుని రాజు, శ్రీహరి నాయక్, జూపల్లి శ్రీకాంత్, కృష్ణారెడ్డి, నందరాజ్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, జూపల్లి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ఆలేరురూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



రామన్నపేట : మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు. బుధవారం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రమాకుమారి, భాగ్య, షాహేదా, శారదా, శ్యామల, పద్మ, భువనేశ్వరి, భాగ్య, అనిత, లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి ఐసీడీఎస్ ఆఫీస్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆసరా, కల్యాణలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మొరిగాడి రమేష్, సంగి రాజు, నాయకురాలు శ్యామల, ఉమ, మంజుల, సునీత, భాగ్య, అనురాధ, బాలమణి, పద్మ, భూలక్ష్మి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రామన్నపేట : అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లకు కనీస వేతనంగా రూ 26వేలు చెల్లించి ఈఎస్‌ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిధానంతో అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, అరుణ, కల్పన, గొరిగె సోములు, ఆదిమూల నందీశ్వర్, బొడ్డుపల్లి వెంకటేశం, సంధ్య, విజయలక్ష్మి, వనజ, వసంత, సనీత, మంజుల, మాధవి, సమత, లలిత, అలివేలు శివకుమార్ పాల్గొన్నారు.

నల్లా, ఇంటి పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్



చౌటుప్పల్ : దుకాణానికి తాళం వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

చౌటుప్పల్ : మున్సిపల్ కేంద్రంలో ఇంటి, దుకాణాల పన్ను వసూళ్లకు మున్సిపల్ సిబ్బంది బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక వలిగొండ రోడ్డులో బకాయిలు చెల్లించని ఓ దుకాణానికి తాళాలు వేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లింగయ్య, బిల్ కలెక్టర్‌లు బుచ్చిరాములు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

ఇంటి, నల్లా బిల్లులు చెల్లించాలి

మోత్కూరు : ప్రజలు తమ ఇంటి, నల్లా బిల్లులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని పలు కాలనీల్లో ఇంటి, నల్లా బిల్లుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వడ్డెర కాలనీలో పన్ను బకాయిలు ఉన్న ఇళ్లకు నల్లా కనెక్షన్లను తొలగించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బీసు రాంబాబు, జి.విక్రమ్‌రెడ్డి, భీముడు, కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు: దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం గిర్దావర్ దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుర్రం నర్సయ్య పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కామునిగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితలు మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, లోడి లావణ్యమధు, లోడి శ్రీను, అంజిరెడ్డి, కోరె మల్లేశం, శేఖర్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

వలిగొండ : పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మధు, రాజు, ఆంజనేయులు, రాము, శంకరయ్య, స్వామి, లలిత, రేణుక, మారయ్య, సాయిలు, శ్రీరాములు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల కౌలు వేలం

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ భూముల కౌలు కోసం బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 44 ఎకరాల 21గుంటల భూమికి కౌలు వేలం నిర్వహించగా 2లక్షల99వేల రూపాయలు సమకూరాయి. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఎంఆర్ఓ సునీత, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఈఓ నరేందర్ రెడ్డి, సర్పంచ్ బాలమణి దేవదాసు, ఎంపీటీసీ బాలచందర్, మాజీ సర్పంచ్‌లు బెజ్జం శ్రీనివాస్, రామాంజనేయులు. ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో మృతి చెందిన వానరానికి బుధవారం గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్, గుంజె రాధసైదులు, పద్మక్రిష్ణయ్య, విజయలక్ష్మి వెంకటేశం భిక్షపతి, మల్లేశం పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వలిగొండ : చెక్కులు అందజేస్తున్న నాయకులు

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పన్నాల రామకృష్ణరెడ్డికి బుధవారం రూ. 60 వేల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాం నర్సింహ, మాకోల్ శివ, అయిటిపాముల శ్రీనివాస్, శ్రీరాం శరత్, ఎదునూరి లక్ష్మణ్, నరేష్, లక్ష్మీ నరసింహ రెడ్డి,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన నూకల జయమ్మకు రూ.32 వేలు,కొండ శ్రీలతకు రూ. 30 వేలు, గంజి లావణ్యకు రూ.32 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కనికరపు రాము, కందారపు సురేష్, నారి రమేష్, బాలస్వామి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చౌటుప్పల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్ అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్‌ప్లేట్లు లేని, నంబర్ ప్లేట్లలో అక్షరాలు సరిగా లేని 31వాహనాలను పట్టుకుని జరిమానా విధించారు. కార్యక్రమంలో సివిల్, ట్రాఫిక్ ఎస్సైలు సైదులు, జానయ్య, ట్రాఫిక్ ఏఎస్‌ఐ ఇద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ దుకాణంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మణి ఎలక్ట్రికల్ దుకాణంలో బుధవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్ జరిగింది. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జైకేసారం గ్రామానికి చెందిన మాదగోని శేఖర్ గౌడ్ పట్టణంలో ఎలక్ట్రికల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. రాత్రి 9గంటలకు దుకాణం మూసి వేసి స్వగ్రామానికి వెళ్లాడు. కాగా రాత్రి10గంటల 30నిమిషాల తర్వాత దుకాణం నుంచి పొగలు వస్తుండడాన్ని స్థానికులు గుర్తించి యజమానికి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.30లక్షల విలువైన ఎలక్ట్రికల్ సామాగ్రి దగ్ధమైనట్లు సమాచారం.

బస్సు సర్వీసు పునరుద్ధరణ

సంస్థాన్ నారాయణపురం: ఇబ్రహీంపట్నం నుంచి బండాలేమురు మీదుగా సంస్థాన్ నారాయణపురం వరకు ఉన్న బస్సు సర్వీసును బుధవారం పునరుద్ధరణ చేశారు. కార్యక్రమంలో బండాలేమురు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, వట్టి వెంకటేష్, వీరయ్య, శ్రీనివాస్, అంజయ్య, రంగయ్య, దుద్య నాయక్ తదితరుల పాల్గొన్నారు.

సీపీఐ నేత కె.లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

సంస్థాన్ నారాయణపురం: సీపీఐ మండల మాజీ కార్యదర్శి కె.లింగయ్య మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని కోతులాపురం గ్రామంలో బుధవారం జరిగిన లింగయ్య అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగయ్య మృతదేహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్ల వెంకట్‌రెడ్డి, నాయకులు గోద శ్రీరాములు, నెల్లికంటి సత్యం, యాదిరెడ్డి, ఉజ్జిని రత్నకర్‌రావు, నాయకులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, మంచాల సైదులు, గాలయ్య, సత్యం, శంకరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.